క్లుప్తంగా

కాంగ్రెస్‌లో చేరిక



పార్టీలో చేరిన యువకులతో మాజీ డిప్యూటీ సీఎం దామోదర రాజనర్సింహ

పుల్‌కల్(అందోల్): మండల పరిధిలోని గొంగ్లూర్ గ్రామంలో పలువురు యువకులు బుధవారం కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా మాజీ డిప్యూటీ సీఎం దామోదర రాజనర్సింహ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో డీసీసీబీ మాజీ డైరెక్టర్ రాంచంద్రారెడ్డి, పార్టీ గ్రామ అధ్యక్షుడు రామక్రిష్టారెడ్డి, వార్డుమెంబర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ

మునిపల్లి(అందోల్): మండల పరిధిలోని తాటిపల్లి, కంకోల్, కప్పాడ్‌వెళ్లే వివిధ వాహనాలను అందోల్ నియోజకవర్గ ఫ్లాయింగ్ స్క్వాడ్ హరి నందన్‌రావు ఆధ్వర్యంలో బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిబంధనలను పాటించనివారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

కాంగ్రెస్ శ్రేణుల ఇంటింటి ప్రచారం

జిన్నారం(పటాన్‌చెరు): మండల పరిధిలోని లక్ష్మీపతిగూడెం గ్రామంలో కాంగ్రెస్ నాయకులు బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీ స్కీంలను ప్రజలకు వివరించారు. అనంతరం ఎంపీపీ రవీందర్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వడ్డె కృష్ణ, సర్పంచ్ శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ ప్రచారానికి అన్ని వర్గాల ప్రజల నుంచి మంచి స్పందన వస్తోందని, రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

బాధితులకు పరామర్శ

నారాయణఖేడ్: పట్టణానికి చెందిన నర్వ మాణిక్యం ముదిరాజ్ తండ్రి కాలుకు ఇన్‌ఫెక్షన్ రావడంతో ఖేడ్‌లోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న కేంద్ర ఆహార సంస్థ మాజీ డైరెక్టర్, విగ్రాం రామాగౌడ్ పీపుల్ వెల్ఫేయిర్ ట్రస్టు చైర్మన్ శ్రీనివాస్‌గౌడ్ బుధవారం ఆస్పత్రికి వెళ్లి బాధితుడిని పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం తడ్కల్‌కు చెందిన జలీల్ కుమారుడు ఇటీవల మృతిచెందగా మృతుడి కుటుంబీకులను పరామర్శించి ఓదార్చారు. ఆయన వెంట ట్రస్టు సభ్యులు వెంకాగౌడ్, అంజాగౌడ్, సాయిగౌడ్, దుర్గాగౌడ్ ఉన్నారు.

వ్యక్తి అదృశ్యం



రాధా గోపిందదాస్

పటాన్‌చెరు టౌన్: వ్యక్తి అదృశ్యమైన సంఘటన పటాన్‌చెరు పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఒరిస్సా రాష్ట్రానికి చెందిన రాధా గోపిందదాస్ (32) బతుకుదెరువు కోసం ఐదేళ్ల క్రితం వచ్చి పటాన్‌చెరు మండలంలోని ఇస్నాపూర్‌లో ఉంటూ స్థానిక ప్రైవేట్ కంపెనీలో పనిచేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఈ క్రమంలో ఈ నెల 16న డ్యూటీకి వెళ్తున్నాని చెప్పి తిరిగి ఇంటికి రాలేదు. దీంతో కుటుంబ సభ్యులు ఎంత వెతికినా ఆచూకీ లభించకపోవడంతో బుధవారం రాధా గోపిందదాస్ సోదరుడు రాధా శ్యామ్ పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

అశోక్‌కుమార్‌కు విద్యారత్న అవార్డు



అవార్డును అందుకుంటున్న అశోక్‌కుమార్

జిన్నారం(పటాన్‌చెరు): మండల పరిధిలోని వావిలాల గ్రామానికి చెందిన నల్లగండ్ల అశోక్ కుమార్ విద్యారత్న జాతీయ అవార్డు లభించింది. పేదలకు విద్యను అందిస్తున్నందుకు గాను బహుజన సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో బుధవారం ఢిల్లీలో నిర్వహించిన కార్యక్రమంలో ఢిల్లీ రాష్ట్ర సాంఘిక, కార్మికశాఖ మంత్రి రాజ్‌కుమార్ చేతుల మీదుగా అశోక్‌కుమార్‌కు అవార్డును ప్రదానం చేశారు. ఈ సందర్భంగా అశోక్‌కుమార్ మాట్లాడుతూ తాను చేసిన సేవలను గుర్తించి విద్యారత్న అవార్డుతో సత్కరించటం సంతోషంగా ఉందని తెలిపారు.

మద్యం బాటిళ్లు స్వాధీనం

జిన్నారం(పటాన్‌చెరు): మండల పరిధిలోని ఖాజీపల్లి గ్రామంలోని పలు దుకాణాల్లో మద్యం విక్రయిస్తున్నారనే విశ్వసనీయ సమాచారంతో సీఐ నయీముద్దీన్ ఆధ్వర్యంలో బుధవారం దాడులు నిర్వహించారు. గ్రామానికి చెందిన చిట్ల కుమార్ వద్ద 44 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు సీఐ నయీముద్దీన్ తెలిపారు.

లక్ష్మీదేవిగా దర్శనం

జిల్లావ్యాప్తంగా శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. దుర్గాదేవి అమ్మవారు బుధవారం లక్ష్మీదేవిగా దర్శనమిచ్చింది. ఈ సందర్భంగా భక్తులు అభిషేక అలంకరణ అర్చన సహిత లలితహోమం, మహా మంగళహారతి తదితర ప్రత్యేక పూజలను నిర్వహించారు.



సదాశివపేట: హట్కర్‌పేటలో అమ్మవారికి పూజలు చేస్తున్న భక్తులు



మునిపల్లి: లక్ష్మీదేవిగా అమ్మవారు



ఝరాసంగం: బాలత్రిపుర సుందరీదేవిగా దుర్గామాత



జిన్నారం: మహాలక్ష్మి అవతారంలో అమ్మవారు

అన్నివర్గాలకు అండగా ఉంటా

- కాంగ్రెస్ హామీలను నమ్మొద్దు
- ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

కల్హేర్(నారాయణఖేడ్): రాబోయే ఎన్నికల్లో ఆశీర్వదించి మరోసారి సేవ చేసే అవకాశం కల్పిస్తే అన్ని వర్గాలకు అండగా ఉంటానని ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి అన్నారు. కల్హేర్ మండల పరిధిలోని కృష్ణాపూర్‌లో బుధవారం బీఆర్‌ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ గ్యారెంటీ కార్డు హామీలను ప్రజలు ఎవరూ నమ్మొద్దన్నారు. బీఆర్‌ఎస్ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని నాయకులు, కార్యకర్తలకు సూచించారు. అనంతరం మండల పరిధిలోని రాపర్తికి చెందిన పలువురు కాంగ్రెస్, బీజేపీ నాయకులు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో ఆత్మ చైర్మన్ రాంసింగ్, జెడ్పీటీసీ నర్సింహారెడ్డి, ఎంపీపీ గుర్రపు సుశీల, కోఆప్షన్ సభ్యులు అలీ, ఘని, వైస్ ఎంపీపీ నారాయణరెడ్డి, రైతుబంధు అధ్యక్షుడు దుర్గారెడ్డి, మాజీ ఎంపీపీ పద్మబాపురాజు, మాజీ ఆత్మచైర్మన్ దిలీప్, సర్పంచ్‌లు కిష్టారెడ్డి, శ్రావణ్‌కుమార్, ఎంపీటీసీ సంగప్ప, పీఏసీఎస్ చైర్మన్లు గంగారెడ్డి, సంగారెడ్డి నాయకులు జనార్దన్, గుర్రపు జలంధర్, కిషన్‌రెడ్డి, పెరుమాండ్ల బాలయ్య, హన్మంత్‌రావు, రాంరెడ్డి, దాడె పండరి, మన్నే భూపాల్ పాల్గొన్నారు.

చర్చి నిర్మాణానికి శంకుస్థాపన

నారాయణఖేడ్: పట్టణంలో మెథడిస్ట్ సెంట్రల్ చర్చి నిర్మాణానికి ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి బుధవారం శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా పాస్టర్లు ఎమ్మెల్యేను దీవించారు. మెథడిస్ట్ చర్చిల జిల్లా సూపరింటెండెంట్ రెవరెండ్ సాలోమన్‌రాజ్, పాస్టర్ జాషువా, మిషనరీ లీగల్ అడ్వయిజర్ నాథన్‌డ్యానీ తదితరులు పాల్గొన్నారు.

బీఎంపీ అభ్యర్థిగా ప్రకాష్ రాథోడ్



ప్రకాష్ రాథోడ్

నారాయణఖేడ్: ఖేడ్ అసెంబ్లీ నియోజకవర్గ బహుజన్ ముక్తి పార్టీ అభ్యర్థిగా కంగ్టి మండలానికి చెందిన ప్రకాష్‌రాథోడ్‌ను ఆ పార్టీ ప్రకటించింది. 12 ఏళ్లుగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల సంక్షేమ కోసం తాను చేసిన అనేక ఉద్యమాలు, పోరాటాలను గుర్తించి తనను పార్టీ అభ్యర్థిగా ప్రకటించిందని ప్రకాష్‌రాథోడ్ తెలిపారు. 21ఏళ్లు దాటిన యువతీ యువకులకు ఉద్యోగం లేదా ఉపాధిని కల్పించడం, విద్య, ఉద్యోగ, ఉపాధి, రాజకీయ, న్యాయ రక్షణ, వ్యాపార, పారిశ్రామిక తదితర రంగాల్లో ఓసీ, ఓబీసీ, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు వారివారి జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించడం, ఎస్సీ, ఎస్టీల మాదిరిగా ఓబీసీలకు పదోన్నతులు, రిజర్వేషన్లు కల్పించడం తమ పార్టీ మెనిఫెస్టోలోని ప్రధాన అంశాలని వివరించారు. పార్టీ గుర్తు మంచం గుర్తు అని తెలిపారు.

బీఆర్‌ఎస్ గెలుపు ఖాయం

ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్



పార్టీలో చేరినవారితో ఎమ్మెల్యే క్రాంతికిరణ్

పట్‌పల్లి(అందోల్): రాబోయే ఎన్నికల్లో బీఆర్‌ఎస్ గెలుపు ఖాయమని ఎమ్మెల్యే చంటి క్రాంతకిరణ్, మాజీ ఎమ్మెల్సీ ఫరూక్‌హుస్సేన్ ధీమా వ్యక్తం చేశారు. మండల పరిధిలోని పోతులబోగూడ గ్రామంలో చౌటకూర్, రేగోడ్, మునిపల్లి మండలాలకు చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు బుధవారం బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారు పార్టీలో చేరినవారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీ మాట్లాడుతూ పదేళ్లుగా సుస్థిరమైన పాలనను అందిస్తూ పేదల కోసం అనేక సంక్షేమ పథకాలను అమలుచేస్తున్న సీఎం కేసీఆర్‌ను మించిన గ్యారంటీ ఏమిలేదన్నారు. మరోసారి తనను గెలిపించి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసేందుకు అవకాశం కల్పించాలని ఎమ్మెల్యే క్రాంతికిరణ్ కోరారు. కార్యక్రమంలో టీఎస్‌టీపీసీ చైర్మన్ మఠం భిక్షపతి, రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్ జగన్మోహన్‌రెడ్డి, డీసీసీబీ మాజీ వైస్ చైర్మన్ జైపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో చేరిక

మునిపల్లి(అందోల్): మండల పరిధిలోని బుస్సారెడ్డిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు బీఆర్‌ఎస్ ప్రధాన కార్యదర్శి శశికుమార్ ఆధ్వర్యంలో బుధవారం బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ తన నివాసంలో పార్టీలో చేరినవారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఫారుక్‌హుస్సేన్, భిక్షపతి, జైపాల్‌రెడ్డి, యువత మండల అధ్యక్షుడు మునిపల్లి అనంద్ తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతాం

ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి



ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరిన సెంట్రింగ్ యూనియన్ సభ్యులు

పటాన్‌చెరు: అభివృద్ధి, సంక్షేమంలో అమీన్‌పూర్ మున్సిపాలిటీని ఆదర్శంగా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి అన్నారు. మున్సిపల్ పరిధిలోని కేఎస్‌ఆర్ కాలనీలో నిర్వహించిన బీఆర్‌ఎస్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిపాలన వికేంద్రీకరణ ద్వారా ప్రజలకు మెరుగైన పాలన అందించాలన్న సమున్నత లక్ష్యంతో సీఎం కేసీఆర్ అమీన్‌పూర్ గ్రామ పంచాయతీని మున్సిపాలిటీగా ఏర్పాటు చేశారన్నారు. మున్సిపాలిటీని అన్నిరంగాల్లో అభివృద్ధి చేసేందుకు రూ.200కోట్లతో వివిధ పనులను చేపడుతున్నామని తెలిపారు. ప్రతిఒక్కరికీ నాణ్యమైన వైద్యం ఉచితంగా అందించాలనే లక్ష్యంతో మూడు బస్తీ దవాఖానాలు ఏర్పాటు చేసినట్లు వివరించారు. అనంతరం బీరంగూడ గోశాలలో నిర్వహించిన ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.

విగ్రహ ప్రతిష్ఠాపనకు ఎమ్మెల్యే హాజరు..

అమీన్‌పూర్ మండలం పటేల్‌గూడ గ్రామ పరిధిలోని బీఎస్‌ఆర్ కాలనీలో నూతనంగా నిర్మించిన శివాలయం, హనుమాన్, వినాయక దేవాలయాల్లో ఏర్పాటు చేసిన విగ్రహ ప్రతిష్ఠాపనకు ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయనను ఆలయ కమిటీ సభ్యులు, కాలనీవాసులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీపీ దేవానందం, జెడ్పీటీసీ సుధాకర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు సెంట్రింగ్ యూనియన్ నాయకుల మద్దతు

పటాన్‌చెరు: ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డికి ఏకగ్రీవాల మద్దతు పరంపర కొనసాగుతూనే ఉంది. అమీన్‌పూర్ మండల పరిధిలోని సెంట్రింగ్ యూనియన్ నాయకులు, సభ్యులు రాబోయే ఎన్నికల్లో ఎమ్మెల్యేకు ఏకగ్రీవంగా మద్దతు ప్రకటిస్తూ యూనియన్ అధ్యక్షులు నాగేంద్ర తెలిపారు. ఈ మేరకు పట్టణంలోని జీఎంఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో మంగళవారం 300 మంది సెంట్రింగ్ యూనియన్ సభ్యులు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. అనంతరం మహిపాల్‌రెడ్డి మాట్లాడుతూ సెంట్రింగ్ కార్మికులకు ఆత్మగౌరవభవనం నిర్మించడంతో పాటు సంక్షేమ పథకాల్లో ప్రాధాన్యత ఇస్తామని హామీనిచ్చారు. ఎంపీపీ దేవానందం, మున్సిపల్ చైర్మన్ పాండురంగారెడ్డి, మున్సిపల్ బీఆర్‌ఎస్ అధ్యక్షులు బాల్‌రెడ్డి, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాసమస్యల పరిష్కారానికి కృషి

ఎన్‌ఎంఆర్ వ్యవస్థాపకుడు నీలం మధు



సమస్యలను తెలుసుకుంటున్న నీలం మధు

జిన్నారం(పటాన్‌చెరు): ప్రజాసమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎన్‌ఎంఆర్ వ్యవస్థాపకులు, చిట్కుల్ సర్పంచ్ నీలం మధు అన్నారు. గుమ్మడిదల మండలంలోని కానుకుంట గ్రామంలో 'మీ కొడుకు మీ గుమ్మంలో' కార్యక్రమంలో భాగంగా బుధవారం మూడో రోజు నీలం మధు పాదయాత్రను కొనసాగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్‌ఎస్ హయాంలో అభివృద్ధి ఏం జరిగిందని ప్రశ్నించారు. తనను ఎమ్మెల్యేగా గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. తాను చేపట్టిన పాదయాత్రలో తన దృష్టికి వచ్చిన ప్రతి సమస్యనూ పరిష్కరిస్తానని తెలిపారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల ఎన్‌ఎంఆర్ యువసేన నాయకులు, కానుకుంట గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ప్రవళికకు కొవ్వొత్తులతో నివాళి



ప్రదర్శన నిర్వహిస్తున్న నాయకులు

నారాయణఖేడ్: గ్రూప్ పరీక్షల కోచింగ్ కోసం హైదరాబాద్‌లో ఉంటూ ఇటీవల ఆత్మహత్యకు పాల్పడిన ప్రవళికకు ఖేడ్‌లో కాంగ్రెస్, ఎన్‌ఎస్‌యూఐ ఆధ్వర్యంలో నివాళి అర్పిస్తూ బుధవారం కొవ్వొత్తులతో ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రవళిక చిత్రపటానికి నివాళులు అర్పించి ఆమె ఆత్మశాంతి కోసం రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం ఎన్‌ఎస్‌యూఐ ఖేడ్ నియోజకవర్గ అధ్యక్షుడు దిలీప్‌రెడ్డి మాట్లాడుతూ బీఆర్‌ఎస్ మెనిఫెస్టోలో విద్య, ఉద్యోగాలు, నిరుద్యోగుల సమస్యల ప్రస్తావన లేకపోవడం బాధాకరమని విమర్శించారు. ప్రవళిక ఆత్మహత్యకు ప్రభుత్వమే బాధ్యత వహిస్తూ ఆమె కుటుంబాన్ని అన్నివిధాలుగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు లోకేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేగా గెలిపిస్తే రుణం తీర్చుకుంటా

తెలంగాణ ప్రజాశక్తి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి దొడ్ల వెంకట్



పార్టీలో చేరినవారికి సభ్యత్వం అందజేస్తున్న దొడ్ల వెంకట్

సదాశివపేట(సంగారెడ్డి): సంగారెడ్డి ఎమ్మెల్యేగా ప్రజలు ఆదరించి గెలిపిస్తే రుణం తీర్చుకుంటానని తెలంగాణ ప్రజాశక్తి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, ఎమ్మెల్యే అభ్యర్థి దొడ్ల వెంకట్ అన్నారు. సదాశివపేట పట్టణంలోని ఆ పార్టీ కార్యాలయంలో వివిధ పార్టీలకు చెందిన 50 మంది నాయకులు, కార్యకర్తలు బుధవారం తెలంగాణ ప్రజాశక్తి పార్టీలో చేరారు. ఈ సందర్భంగా దొడ్ల వెంకట్ మాట్లాడుతూ రాబోయే అసెంబ్లీ ఎన్నికల బరిలో తెలంగాణ ప్రజాశక్తి పార్టీ పోటీలో ఉంటుందన్నారు. తనను పెద్ద మనస్సుతో ఆదరించి ఓట్లేసి ఎమ్మెల్యేగా గెలిపిస్తే ప్రాణం ఉన్నంతవరకు ప్రజా సంక్షేమం కోసం పనిచేస్తానని తెలిపారు. కార్యక్రమంలో ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి బస్వరాజ్‌పాటిల్, రాష్ట్ర కార్యదర్శులు వీరేష్ పాటిల్, బ్రాహ్మజీ, కార్మిక విభాగం జిల్లా అధ్యక్షుడు కట్కం వీరేష్, ఇన్‌చార్జి నిరడి రవి, నాయకులు ఎర్రోళ్ల రమేష్, పవన్, జగదీష్, రషీద్, మల్లేష్, గోవింద్ పాల్గొన్నారు.

ఇన్‌చార్జి ఎంపీడీఓగా శ్రీనివాస్

కల్హేర్(నారాయణఖేడ్): కల్హేర్ ఇన్‌చార్జి ఎంపీడీఓగా శ్రీనివాస్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఇన్‌చార్జి ఎంపీడీఓగా పనిచేసిన సంగ్రామ్ ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంఘించారని సస్పెన్షన్ వేటు వేసిన విషయం విదితమే.. కార్యాలయంలో ఎంపీఓగా పనిచేస్తున్న శ్రీనివాస్‌కు అదనపు బాధ్యతలు అప్పగిస్తూ జెడ్పీ సీఈఓ ఎల్లయ్య ఉత్తర్వులు జారీ చేశారు.

వైఎస్సార్‌టీపీ టికెట్‌కు దరఖాస్తు

జహీరాబాద్ టౌన్: జహీరాబాద్ నియోజకవర్గం వైఎస్సార్‌టీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా టికెట్ కోసం ఆ పార్టీ ఇన్‌చార్జి జోన నరేష్ హైదరాబాద్‌లోని లోటస్‌పాండ్‌లో ఆ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధులు పట్టంరాంరెడ్డి, నీలం రమేష్, సత్యవతిని బుధవారం కలిసి దరఖాస్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ పార్టీ ఆవిర్భావం నుంచి క్రియాశీలకంగా పని చేస్తున్నానని తెలిపారు. టికెట్ లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

సీతారామచంద్రస్వామి ఆలయంలో పూజలు

హత్నూర(సంగారెడ్డి): మండల పరిధిలోని బోరపట్ల గ్రామంలోని సీతారామచంద్రస్వామి ఆలయంలో ఎమ్మెల్యే నర్సాపూర్ మదన్‌రెడ్డి బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన వెంట జెడ్పీటీసీ ఆంజనేయులు, ఎంపీపీ నర్సింహులు, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



పూజలు చేస్తున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

కాంగ్రెస్‌తోనే సంక్షేమం, అభివృద్ధి

ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి కాటా శ్రీనివాస్‌గౌడ్



నరేందర్‌రెడ్డిని సన్మానిస్తున్న కాటా శ్రీనివాస్‌గౌడ్

పటాన్‌చెరు టౌన్: కాంగ్రెస్‌తోనే సంక్షేమం, అభివృద్ధి సాధ్యమని ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి కాటా శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. పటాన్‌చెరు పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే కుమారుడు మనోహర్ రెడ్డి ఇంట్లో పటాన్‌చెరు మాజీ కార్పొరేటర్ సపన్నదేవ్, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు కాటా సుధారాణి, మైనార్టీ జిల్లా అధ్యక్షులు హబీబ్‌జాని, పట్టణ అధ్యక్షుడు నర్సింహారెడ్డి తదితర ముఖ్య నాయకులతో కలిసి బుధవారం కాంగ్రెస్ ఆరు గ్యారంటీ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కాటా శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలను ప్రజల్లోకి తీసుకువెళ్లి పార్టీ గెలుపే లక్ష్యంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం పట్టణంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సంజీవరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు శ్రీకాంత్‌రెడ్డి, సుధాకర్‌గౌడ్, వడ్డే కృష్ణ, ఆదిత్యరెడ్డి, ధీరజ్‌రెడ్డి, శ్రీనివాస్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతిఒక్కరికీ ప్రాధాన్యం ఇస్తాం

జిన్నారం(పటాన్‌చెరు): ఇతర పార్టీల నుంచి కాంగ్రెస్‌లో చేరిన ప్రతిఒక్కరికీ ప్రాధాన్యం ఇస్తామని ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి కాటా శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. గుమ్మడిదల గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ మాజీ మండల అధ్యక్షులు, మాజీ ఉపసర్పంచ్ నరేందర్‌రెడ్డితో పాటు పలువురు బీఆర్‌ఎస్ ముఖ్య నేతలతో బుధవారం కాటా శ్రీనివాస్‌గౌడ్ సమావేశమయ్యారు. కొంతకాలంగా నరేందర్‌రెడ్డి బీఆర్‌ఎస్‌లో అసంతృప్తిగా ఉన్నారనే ప్రచారం జరగటం, అనూహ్యంగా కాటా శ్రీనివాస్‌గౌడ్ ప్రత్యేకంగా నరేందర్‌రెడ్డితో సమావేశం కావటంతో చర్చనీయాంశంగా మారింది. అనంతరం కాటా శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ నరేందర్‌రెడ్డిని తమ పార్టీలోకి రావాలని ఆహ్వానించామన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు వడ్డె కృష్ణ, నర్సింగ్‌రావు, నాయకులు మద్దివీరారెడ్డి, ప్రతాప్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

భారీ పరిశ్రమలను తీసుకొచ్చిన ఘనత కాంగ్రెస్‌దే

రామచంద్రాపురం (పటాన్‌చెరు): పటాన్‌చెరు, రామచంద్రాపురం పరిధిలోని బీడీఎల్, బీహెచ్‌ఈఎల్, ఇక్రిశాట్ లాంటి భారీ పరిశ్రమలు, సంస్థలను తీసుకొచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకే చెందుతుందని ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి కాటా శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. బుధవారం రాత్రి కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఈశ్వర్ సింగ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కాంగ్రెస్ ప్రచారసభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంతంలో భారీ పరిశ్రమలను తీసుకురావడం, యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీకి చెందుతుందన్నారు. బీఆర్‌ఎస్ నేతలు ఓటమి భయంతో అసంతృప్తులకు డబ్బులు ఇచ్చి బుజ్జగిస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, కేసీఆర్ ప్రభుత్వానికి ప్రజలు సరైన గుణపాఠం నేర్పుతారన్నారు. సభలో నియోజకవర్గ స్థాయి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బతుకమ్మ సంబురం



బతుకమ్మ ఆడుతున్న విద్యార్థినులు

సదాశివపేట(సంగారెడ్డి): పట్టణంలోని పద్మనాభ డిగ్రీ కళాశాలలో విద్యార్థినులు అధ్యాపకులు బుధవారం బతుకమ్మ సంబురాలను ఘనంగా జరుపుకున్నారు. తిరొక్క పూలతో బతుకమ్మలను తయారు చేసి ఆనందంగా ఆడిపాడారు. అనంతరం సమీపంలోని ఊబచెరువులో బతుకమ్మలను నిమజ్జనం చేశారు. ప్రిన్సిపాల్ అనిల్‌కుమార్, వైస్ ప్రిన్సిపాల్ నాగరాజు. అధ్యాపకులు పాల్గొన్నారు.